358)ముఖారి

ప॥ ఇట్టినా వెఱ్ఱితనము లేమని చెప్పుకొందును। నెట్టన నిందుకు నగి నీవే దయజూడవే॥

చ॥ పాటించి నాలో నుండి పలికింతువు నీవు। మాటలాడనేరుతునంటూ మరి నే నహంకరింతును।
నీటున లోకములెల్లా నీవే యేలుచుండగాను। గాటాన దొరనంటా గర్వింతు నేను॥

చ॥ నెమ్మది బ్రజలనెల్లా నీవే పుట్టించగాను। తమ్మి నేనే బిడ్డల గంటినంటా సంతసింతును।

**************************************************************************************************



**************************************************************************************************

సమ్మతి గదించుకొంటి నీవే సర్వసంపదలు నొసగగాను। యిమ్ముల గడించుకొంటి నివి నేనంటా నెంతు॥

చ॥ మన్నించి యిహపరాలు మరి నీవే యియ్యగాను। యెన్నుకొందు నాతపోమహిమ యిది యనుచును।
వున్నతి శ్రీవేంకటేశ నన్ను నేమి చూచేవు। అన్నిటా నాయాచార్యువిన్నపమే వినవే॥